
# పెలపాంసు

**తాడేపల్లి భాగ్యలక్ష్మి మాధవ్**



అడ్వర్టయిజ్ మెంట్ కోసం డిటర్జెంట్ సోప్‌తో ఉతికిన తెల్లని వీరలా ఆకాశం మెరిశి పోతోంది.

"అలవాటు ప్రకారం కాళ్ళు పార్క్‌లోకి లాగాయి.

"వావీ చూసింది సోనీ".

"ఐదు".

"అమ్మో! వాలా టైమయ్యింది"... తనలో తనే అనుకుంది సోనీ.

"హోయ్ ... హనీ..."

"తలెత్తింది."

"రాజా."

"అబ్బ! రాజా! వా పేరు సోనీ... హనీ కాదు". విసుగు ఆ కంఠంలో.

"చూడూ! అందరికీ సోనీ... వాకు మాత్రం స్వీటి హనీ. కొట్టొచ్చే విలిపితనం... మరికొంత కొంటెతనం..."

"ఇంకోసారి అలా పిలివావంటె... అదీ పబ్లిక్ పార్క్‌లో..."

"అంటే పబ్లిక్ కాకుంటే ఇష్టమేగా..."

"ఛీ...ఛీ... నీకెన్నిసార్లు చెప్పినా... సిగ్గు లేదు..."

వాకెందుకూ... సిగ్గు! నీకుండాలి... నేనేమైనా ఆడపిల్లనా!...

వెక్కిరింత ఆ మాటల్లో.

"అబ్బబ్బ! రాజా! నీతో నేనసలు మాట్లా డను...అసలు నన్నెందుకిలా వెంటాడుతావు... ఎన్ని సార్లు చెప్పామలి? నా వెంట పడద్దని..."

"ఏం? ఎందుకని? కారణం చెప్పు!..."

"సవాలక్ష కారణాలు... నీకు చెప్పాల్సిన అవసరం లేదు.."

"కారణం చెప్పేదాకా నేవిలా వెంటపడు తూనే ఉంటాను...సారీ ఫర్ ది ట్రబుల్!" మొండి సమాధానం.

విసవిసా నడుస్తూ పార్కు బయటకు నడి చింది సోనీ.

ఒక్క పరుగులో సోవికి అడ్డం విల్చున్నాడు రాజా.

"ప్లీజ్! రాజా! వన్నొదులు... ఇప్పటికే వాలా టైమయ్యింది".

"ఇప్పటి దాకా ఎక్కడున్నావు? నీకోసం ఆఫీసుకెళ్ళాను... అయిదు గంటలకే వెళ్ళిపో యావని నీ ఫ్రెండ్ చెప్పింది" సందేహంగా అడిగాడు రాజా.

"అదిగో! అలాంటి చచ్చు ప్రశ్నలు వెయ్యొ ద్దని ఎన్నిసార్లు చెప్పాను".

కోపంతో సోనీ ముక్కుపుటాలదిరాయి.

"సారీ! వెరీ సారీ! ఇంకెప్పుడూ అడగనుగా.. .. కాసేపు పార్కులో కూర్చుందాం... రావూ..." అర్థింపు... చల్లని మంచులా... కరిగి నీరుగా మార్చగలిగినంతగా..."

వ్వారు మాటలేకుండా... వెనక్కు తిరి గింది సోనీ.

రాజా కళ్ళల్లో వింత మెరుపు... రాజ్యాలు గెలిచినంత గర్వం... పౌర్ణమినాటి సాగరుని పొంగు...

"వెమ్మదిగా... సామ్రాజ్యాన్ని పాలించే చక్ర వర్తి సింహాసనంపై అధిష్ఠించినంత... ఠీవిగా. .. సోనీ ప్రక్కనే కూర్చున్నాడు రాజా.

"ఆ... ఇపుడు చెప్పు... ఏమిటే నీ సొద..." తెచ్చిపెట్టుకున్న విసుగుతో అంది సోనీ".

మౌనంగా ఆమె కళ్ళల్లోకి చూశాడు.

ఆ చూపు వాలు... ఆమె మదిలో వెయి వీణలు మోగటానికి... ఆ చూపు వాలు... కొండలాంటి తన పట్టుదలను... దూది పింజ లా... పారద్రోలటానికి ఆ చూపు వాలు... సర్వాన్నీ మరచి అతని ఒడిలో వాలి పరవసించ టానికి... కానీ...

మధువులాంటి మత్తుని తనలో ప్రవేశింప చేసే... ఆ చూపునుంచీ తప్పించుకోవటానికి ... ఒక్కసారిగా తలవిదిలించింది... చూపు మరలించింది. బలవంతంగా ఆమెలోని ఆ మార్పు అతనికి తెలుస్తూనే ఉంది. అతనికి




తెలుసు.

ఆ చూపులోని విసుగూ... ఆ మాటలోని కరుకూ...బలవంతంగా తెచ్చి పెట్టుకున్నవనీ... అయినా తెలియనట్టే ఉంటాడతను.

పసిపాప నవ్వులోని స్వచ్ఛత... పాపకళ్ళలోని పవిత్రత... సోనీ ముఖంలో.

ఆమె అలాగే తన కళ్ళముందు ఎప్పుడూ ఉండాలనీ... ఎనలేని ఆశ.

పగలూ, రాత్రీ తేడా లేకుండా, ఆమెని అలా చూస్తుంటే చాలు...

అలాగే చచ్చిపోయినా... చాలు... అదే... తన కోరిక... పిచ్చి కావచ్చు. ఆ పిచ్చే తనకానందం.

"ఎందుకు చెప్పు! ఏం మాట్లాడాలి? ఎందుకు పిలిచావు..." సోనీ మాటలతో ఉలిక్కిపడ్డాడు రాజా.

"ఏముంది చెప్పటానికి? రోజులాగే కాసేపు కూర్చుందామని"

"అంతే..."

"అంతేనా?"

"ఊ..."

"సరే! కూర్చున్నాంగా! పదపోదాం?"

"హనీ..."

"అదిగో..." మళ్ళీ తెచ్చి పెట్టుకున్న కోపంతో... అంది సోనీ"

"సారీ! నిన్ను అలాగే పిలుస్తాను... నన్ను క్షమించు.. దీనంగా ఉంది అతని గొంతు.

క్షణంలో మారిపోయే అతని వింత ప్రవృత్తి మామూలే.

"సరే... సరే... నీ ఇష్టం... ఇంక వెడతాను.

నెమ్మదిగా లేచి బయటకు నడిచింది సోనీ.

అలాగే బొమ్మలా కూర్చుండిపోయాడు రాజా.

ఒక్కసారి వెనక్కు తిరిగింది సోనీ.

"సమస్త సామ్రాజ్యాన్నీ శత్రువులు ఆక్రమించగా, నిస్సహాయంగా... వారి చేతిలో చిక్కిన మహా సామ్రాట్టులా... మౌనంగా... అతి దీనంగా... సర్వం... శూన్యంగా... చూస్తూ... ఉన్న అతన్నీ చూడలేక... విసవిసా నడుస్తూ వెళ్ళిపోయింది. ఆమె అంతరంగంలో...మహాతుఫాను...

విరామం లేని తుఫాను...''

★★★

"బజ్...బజ్'' మని కాలింగ్ బెల్ మ్రోతకి బద్ధకంగా లేచి, నైటీ సర్దుకుని నెమ్మదిగా లేచి... అద్దం ముందు నిల్చుని తన రూపాన్ని చూసుకుంది పోనీ.

పూర్తిగా నిద్రమత్తు ఒదలని కళ్ళు ఇంకా మత్తుగా వాలిపోతున్నాయి. చెదిరిన వెంట్రుకలన్నీ ముఖం మీద పరుచుకున్నాయి. అలసిపోయి నట్లున్న ముఖం వింత అందంతో మెరుస్తోంది. అక్కడే ఉన్న స్లిప్పర్స్ వేసుకుని... ముంగురులు సర్దుకుంటూ వచ్చి... తలుపు తీసింది పోనీ.

"ఎదురుగా... రాజా...''

"హల్లో! గుడ్ మార్నింగ్''.

ఒక్క నిముషం తొట్రుపడిందామె. అయినా ఆమె కళ్ళు ఆనందంతో మెరుస్తున్నాయి.

గుమ్మానికడ్డంగా నిలుచున్న ఆమెని చూసి చిన్నగా నవ్వాడు రాజా.

"లోపలకు రానీయవా!''... రెండడుగులు ముందుకు వేశాడు రాజా.

"జస్ట్... వన్ మినిట్ ప్లీజ్...'' గబుక్కున తలుపేసి లోపలకు పరుగెత్తింది పోనీ. గబగబా టీపాయి మీద ఉన్న గ్లాసూ బాటిలూ, తినగా మిగిలిన చిప్స్...అన్నీ అక్కడ నుంచీ తీసేసింది.

అయిదు నిముషాల్లో నైటీ మార్చుకుని, చీర కట్టుకుని, ఒకసారి అద్దంలో చూసుకుని, పరుగెత్తికొచ్చి తలుపు తీసింది.

ఒక్క క్షణం ఆమెవంక చూశాడు రాజా.

నైటీలో ఒక రకంగా... చీరలో ఒకరకంగా కనుపిస్తున్న ఆమె అందాల్ని తనివితీరా చూశాడు రాజా. అతని కళ్ళు తృప్తితో మెరిశాయి.

"రా... లోపలకు...'' ఆహ్వానించిందామె.

ఇంత హఠాత్తుగా తన అడ్రస్ కనుక్కొని ఇంటికి రావలసిన అవసరం ఏ మొచ్చిందా ఆమె కర్థం కాలేదు... కానీ అతని రాక మాత్రం ఎండి బీట్లు వారిన నేలపై పడ్డ తొలకరి చినుకులా... చల్లగా... హాయిగా...

లోపలకడుగు పెడుతున్న అతను చుట్టూ కలయచూశాడు.

కిటికీలకు, తలుపులకు వైట్ గ్రీన్ కర్టెన్లూ, గది మధ్య టీపాయ్, చుట్టూ నాలుగు కుర్చీలు... ఫేము అందంగా అల్లినవి. చక్కని దిండ్లూ... వాటికి గ్రీన్ కలర్ పిల్లో కవర్స్... మూలగా కలర్ టి.వి. ఒక ప్రక్క గాడ్రేజ్ బీరువా.. గ్రీన్ కలర్ కార్పెట్టూ... ఒక పక్క సింగిల్ కాట్... దాని మీద తెల్లని దుప్పటీ... గ్రీన్ కలర్ పిల్లో కవర్ల మీద గుడ్ నైట్ అండ్ స్వీట్ డ్రీమ్స్.. అన్న తెల్లటి అక్షరాలూ... కార్నర్‌లో పెట్టిన ఇత్తడి కుండీనుంచి... నలుమూలలా పాకి అందంగా అమరిన మనీప్లాంట్...ఆమె టేస్ట్ ఫెంటాస్టిక్' ఎటు చూసినా... కంటికి ఆహ్లాదంగా కనుపించే లేత ఆకుపచ్చ... ఎవర్ గ్రీన్... ఆఖరికి ఫ్రిజ్ కలర్ కూడా గ్రీన్..

"ఏమటలా ఆగిపోయావు...రా... కూర్చో...'' అంటూనే తను కూడా కూర్చుంది పోనీ.

నెమ్మదిగా కుర్చీలో కూర్చున్నాడు రాజా.

"అవునూ! తమరి ఆగమనానికి కారణం సెలవిస్తారా?'' నవ్వుతూ అడిగింది పోనీ.

చెప్పాల్సిందేనా? కొంటెగా అడిగాడు రాజా

"అంటే''...

"అబ్బే!... నిన్ను చూసి పోదామని. కానీ... నిన్ను చూసేదాకా ఏదో... చెప్పాలనీ... మాట్లాడాలనీ వచ్చాను... ఇపుడు ఒక్కటీ గుర్తు రావటం లేదు.''

"ఫక్కుమంది పోనీ''.

"పోనీ ఓ పనిచేయి. నేను కాఫీ తెస్తాను... అందాకా ఎందుకొచ్చావో ఆలోచించుకో.. ఓ.కె.? '' ప్రశ్నార్థకంగా చూసింది పోనీ.

"ఓ.కె...'' ఉత్సాహంగా అన్నాడు రాజా.

నవ్వుతూ.. అతని తల మీద చిన్నగా మొట్టి వంటగదిలోకి వెళ్ళింది పోనీ.

నెమ్మదిగా... ఆమె వెనుకే వచ్చి గుమ్మం పట్టుకుని నిల్చున్నాడు రాజా.

సన్నగా కూనిరాగం తీస్తూ... స్టౌ వెలిగించి పాలు పెట్టి వెనుతిరిగింది పోనీ.

తననే చూస్తూ అలాగే నిలుచున్న రాజాని చూసి తెల్లబోయిందామె.

అతని ముఖంలోని ఏదో తెలియని మార్పు కళ్ళల్లో మత్తు... ఏదో కోరిక...

"హనీ...'' అతని మాటల్లో తడబాటు.

"మౌనంగా నిలబడి పోయింది పోనీ. ఆమెకేమిటో అంతా అయోమయంగా ఉంది. అతనిని ఎపుడూ చూడని పాత మార్పు. అమాయకంగా పసిపిల్లవాడిలా ఉండే... అతని ముఖంలో ఏదో తెలియని కఠినత్వం స్పష్టంగా మెరిసే ఆకళ్ళలో ఎర్రని జీర... కోరికతో ఉప్పొంగిన శరీరం.

"హనీ...''

ఉలిక్కిపడిందామె. వెనువెంటనే తేరుకుందామె.

"ఏమిటి రాజా! ఏమైంది? అలా ఉన్నావేం? అలా కూర్చో...కాఫీ తెచ్చేస్తాను...వన్ మినిట్...'' వెనక్కు తిరిగిందామె...''

కానీ పూర్తిగా తిరగనే లేదు... ఒక్క ఊపుతో అతని బాహువుల్లో చిక్కిపోయింది హఠాత్తుగా.

"అయ్యో! రాజా! ఏమిటిది?'' గట్టిగా గింజుకుంటూ అరిచిందామె.

"ఏ... హనీ... నా డార్లింగ్... నన్నడ్డు పెట్టద్దు... ప్లీజ్...నా ఈ ఆనందం శాశ్వతం చేయినూ...ఇంకెపుడూ నిన్నేం కోరను.నిజం.. ఒక్కసారి... ఈ ఒక్కసారి... కోరికతో ఊగిపోయాడు రాజా. నా మాట కాదన్నావంటే... నీ

## నిక్‌నేమ్ అంటే చిరాకు

మీనాక్షి శేషాద్రికి మరో మూడు పేర్లున్నాయట. జయశ్రీ, మాధురి అనే పేర్లతోపాటు ఆమె అసలు పేరు శశికళ ఉండనే ఉంది. అదే విషయం మీనాక్షి తల్లి ఒక షూటింగ్‌లో చెప్తే రిషీకపూర్ — అసలు ఈ మూడు పేర్లనేవి ఎందుకుంటాయో నాకు అర్థం కాదు. పేరు ఏమయినా ఆ మనిషి దగ్గర అదే వాసన వస్తుంది మరి అన్నాడు.



## హీరోయిన్ అయినా బాగుండును



'దమిని' చిత్రంలో రిషీకపూర్ సరసన మీనాక్షిశేషాద్రి కథానాయికగా నటిస్తుండటంతో ఆ చిత్ర దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి తను అభిమానించే మీనాక్షిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాడట. ఒకపాటలో మీనాక్షికి ఆరు డ్రస్‌లు మార్చారట. అది చూసి హీరో రిషీకపూర్ ఎందుకొచ్చిన మగజన్మ! హాయిగా మీనాక్షిగా పుట్టినా బాగుండేది అంటూ కామెంట్ వేశాడు

కళ్ళముందే చచ్చిపోతాను. మొండిగా అంటూనే ఆమెని గట్టిగా కౌగిలించుకున్నాడతను.

"ఛ... రాజా! ఒదులు... ఏమిటిది... అరుస్తూ అతని పట్టు విడిపించుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తోంది సోనీ.

తనను తిరస్కరించే కొద్దీ అతనిలో మరంత పట్టుదల ఎక్కువయి... ఆమెని గట్టిగా తన హృదయానికత్తుకున్నాడు. ఆజానుబాహుడైన అతని బాహువుల్లో ఆమె గువ్వలా ఒదిగి పోయింది... అతని కౌగిలి ఆమె స్వర్గం... అందులోనే చచ్చిపోవాలని ఆమె చిరకాల కాంక్ష. ఆక్షణం శాశ్వతం అయి... తను... చచ్చిపోతే... ఒక్క క్షణం వింతైన మత్తు ఆమెని ఆవరించింది... కానీ... వెంటనే తేరుకుంది... ఏమైనా అతనికి లొంగకూడదు...అంతే. పిచ్చి బలంతో అతన్ని తోసింది.

పట్టు తప్పిన అతని తల గుమ్మానికి కొట్టుకుని బొప్పి కట్టింది. క్షణకాలం అలా నిర్విణ్ణుడై చూస్తుండిపోయాడు.

సోనీ వెంటనే బాత్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపు మూసుకుంది.

రాజాకి మాత్రం ఏం తెలియటం లేదు. ఏమయింది తనకీ రోజు? ఏం వేశాడు తను? ఇన్నాళ్ళు తన నిగ్రహం ఏమయిపోయింది? అతని మత్తు ఒక్కసారి దిగిపోయింది... నీరసంగా కుర్చీలో చతికిలబడ్డాడు. సోనీ ముఖం ఎలా చూపాలో అతనికర్థంకావటం లేదు.

నెమ్మదిగా లేచి బయటకు నడవబోయాడు ... అంతలో బాత్‌రూమ్‌లోనుంచే సోనీ బయటకొచ్చింది. ముఖం తుడుచుకుంటూ.

"అరె... వెళ్ళిపోతున్నావేమిటి? రాజా! మధురంగా పిలిచింది.

"కాదు హనీ! ఇంక వెడతాను... నన్ను క్షమించు..." ఏదో అనబోయిన అతని నోరు సున్నితంగా మూసి... నెమ్మదిగా అతన్ని తీసుకొచ్చి కుర్చీలో కూర్చోపెట్టింది".

"పిచ్చి రాజా! ఇపుడేమయింది చెప్పు? అంత బాధపడటానికి..."

"రిలాక్స్... రిలాక్స్..." హాయిగా స్వచ్ఛంగా నవ్వుతున్న ఆమెని చూచి... రాజా సిగ్గుతో తలవంచుకున్నాడు.

పాలు పొంగి కమురు వాసన వేస్తున్నాయి.

"అరె! చూశావా! నీ మూలాన పాలు పొంగిపోయాయి. అందుకే నీళ్ళు చల్లాను. చూడూ! పొంగని పాలు నిప్పు సెగకి కాటకు వాసన వేస్తాయి. కాటు వాసన వేసిన పాలు ఎవరయినా తాగుతారా! అందుకే పొంగేపాలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఆ తర్వాత అంతా వృధాయే.. ఉండు కాఫీ తెస్తాను..."

రెండు కప్పులతో వేడి వేడి కాఫీ తెచ్చి ఒకటి రాజాకిచ్చి వేరొకటి తను తీసుకుంది. ఏమి జరగనట్లుగా తుళ్ళుతూ మాట్లాడుతున్న ఆమెని చూసి నిట్టూర్చాడు రాజా.

కాఫీ తాగి లేచి నిల్చున్నాడు..." వెళ్ళొస్తాను ..."

"మంచిది రాజా... అనవసరంగా ఆలోచించి మనసు పాడుచేసుకోకు... అవునూ.. ఇల్లెలా... తెలిసిందీ..."

............

"సోనీలే! ఎలా తెలిస్తే ఏం? నువ్వు వచ్చావు. .. అంతే చాలు... మళ్ళీ ఎప్పుడొస్తావూ..."

"మళ్ళీనా?"

"ఏం? ఇంక రావా?"

"ఏం మాట్లాడాలో తెలియటలేదు రాజాకి"

నెమ్మదిగా లేచి గడపదాకా వచ్చాడు.

వెనకే సోనీ కూడా వచ్చింది.

"వస్తా... హనీ!" తలవంచుకుని వెళ్ళిపోయాడు రాజా.

అతను వెళ్ళిన వైపే చూస్తూ... "పిచ్చి రాజా! నీకెలా చెప్పను నా బాధని ఆరని నా గుండె మంటను ఎలా ఆర్పను? ఎలా... ఎలా..."

లోపలకొచ్చిన సోనీ తిరిగి ఫ్రిజ్‌లోంచి బాటిల్ బయటకు తీసి నెమ్మదిగా ఓపెన్ చేసింది.

తిరిగి కాలింగ్ బెల్ మోగేవరకూ ఆమెలేవ నవసరం లేదు... తాత్కాలికంగా కొన్ని గంటల పాటు ఆమె గుండె మంటను ఆర్పగలిగేది ఆ మందు మాత్రమే...

## రక్షక భటునకు అపూర్వ మర్యాద

విజయవాడ మేరీస్టెల్లా కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరము చదువుతున్న కుమారి పి. మృదుల ఉత్తమ మర్యాదస్థుడైన రక్షకభటునకు బహుమతి ఇస్తానని, ప్రకటించినది. ముందుగా వేడుకల్లో మాట్లాడానికి నాకో రెండు నిముషాలు అవకాశమివ్వండి అని పోలీసు అధికారుల అనుమతి తీసుకొని, ఆమె పోలీసు ప్రజా సంబంధాల గురించి ప్రసంగించింది. చట్టానికి అనుగుణంగా, నడిచే జనంతో మర్యాదగా, చట్టాన్ని ధిక్కరించే వారితో కఠినంగా వ్యవహరించాలని ఆమె పోలీసులను కోరింది. ఆమె ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు నగర పోలీసులు నిర్వహించిన వక్తృత్వ పోటీలో ఆమె రెండొందల రూపాయల నగదు బహుమతిని అందుకుంది. ఆ డబ్బుతో సేవింగ్స్ బాంక్స్ కొంటే ఇప్పటికి 375 రూపాయలైంది. ఈ మొత్తంలో 116 రూపాయలను స్థానిక గవర్నర్ పేట క్రైమ్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేయుచున్న శ్రీ కృష్ణప్రసాద్‌కి జనవరి 26' 1992న జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో కుమారి మృదుల బహుమతిగా ఇచ్చింది.

— ముద్దా విజయలక్ష్మి